RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 171 మంగళవారం, ఏప్రిల్ 22 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## క్రైస్తవ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్
# కన్నుమూత

**న్యూఢిల్లీ :**క్రైస్తవ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూశారు. వాటికన్ సిటీలో ఆయన కన్నుమూశారు. 88 ఏళ్ల పోప్ ఫ్రాన్సిస్ ఆదివారం ఈస్టర్ వేడుకలకు హాజరయ్యారు. ఈస్టర్ సందేశం కూడా ఇచ్చారు. గత కొంతకాలంగా పోప్ శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్నారు. 2013లో ఫ్రాన్సిస్ పోప్‌గా బాధ్యతలు చేపట్టారు. 1936లో లాటిన్ అమెరికా దేశం అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. ఆయన అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో, ఆయన జెస్యూట్ పూజారిగా, అర్జెంటీనాలో కార్డినల్‌గా సేవలందించారు. పోప్‌గా, ఆయన వినయం,



సామాజిక న్యాయం, పర్యావరణ సంరక్షణ, అంతర్ధార్మిక సంభాషణలపై దృష్టి సారించారు. లాటిన్ అమెరికా నుంచి పోప్‌గా ఎంపికై అరుదైన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు. కొద్దిరోజుల క్రితమే పోప్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత పర్యటనకు ముందు పోప్ ఫ్రాన్సిస్ ఆశీస్సులు తీసుకున్నారు. పోప్ ఫ్రాన్సిస్ రష్యా -ఉక్రెయిన్ యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రెండు దేశాలు శాంతిని పాటించాలని పలుమార్లు సందేశాన్ని ఇచ్చారు.

## కలిసి నడుద్దాం..నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం..
### జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం



**జపాన్:**తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకా శాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచ దేశాలకు తెలియజేశారు. జపాన్ పర్యటనలో భాగంగా ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్? పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. జపాన్‌తో ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా మార్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తెలంగాణ-జపాన్ భాగస్వామ్యంతో భవిష్యత్తు ప్రణాళికలకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జపాన్ కంపెనీలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తులు తయారు చేసి భారత మార్కెట్‌తో పాటు ఇతర దేశాలకు ఎగుమతులు చేయవచ్చని జపాన్ కంపెనీలకు సూచించారు.

## వచ్చే మూడు రోజులు వర్షాలే వర్షాలు



**హైదరాబాద్ :**ఈశాన్య మధ్య పదేశ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న ఉత్తర-దక్షిణ ద్రోణి ఇప్పుడు ఉత్తర ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళ నాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిమీ ఎత్తు వరకు విస్తరించి ఉంది.వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలుఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురుగాలులు గంటకు 30-40 కిమీ వేగంతో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కిమీ. వేగంతో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కిమీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

## రూ. 500 నోట్లపై కీలక అప్ డేట్
# కేంద్రం వార్నింగ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధి చెందిన టెక్నాలజీని మానవాళి మంచికి వినియోగిస్తే మంచిదే. కానీ అదే దుర్వినియోగం అయితే మాత్రం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవలసి ఉంటుంది. బ్యాంక్ అకౌంట్‌లో నగదు వేసి.. ఇంటికి తిరిగి వచ్చేసరికి.. సైబర్ నేరగాళ్ల తమ మాయో పాయంతో వాటిని కొట్టేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో.. సరికొత్త టెక్నాలజీ వినియోగించి రూ.500 దొంగ నోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వీటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. ఈ దొంగ నోట్లు దాదాపుగా



అసలు నోట్లను పోలి ఉన్నాయని వివరించింది. చాలా పరీక్షగా గమనిస్తేనే కానీ.. అసలు నోటుకు, నకిలీ నోటుకు తేడా తెలియని విధంగా ఉన్నాయని స్పష్టం చేసింది.అయితే ఈ దొంగ నోట్లకు, అసలు నోట్లకు మధ్య తేడాను చిన్న స్పెల్లింగ్ ఉందని.. దీనిని ఇట్టే గుర్తించ వచ్చుని ప్రజలను సూచించింది. దీనిని గుర్తించడంలో ఇదే కీలకమని పేర్కొంది.కరెన్సీ నోట్లపై సాధారణంగా అని ఉంటుందని.. కానీ దానిలో అనే పదంలో బదులుగా ని ఉంటుందని.. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు స్పష్టంగా పరిశీలించాలని ప్రజలకు సూచించింది.ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాద కరమని వెల్లడించింది. వీటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు, సంస్థలు, ఏజెన్సీలను సూచిం చామని వివరించింది. ఈ విషయంలో ప్రజ లు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సూచించింది.



### గెట్ రెడీ.. మరికొన్ని గంట్లో
## ఇంటర్ రిజల్ట్స్..

**హైదరాబాద్ :**తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు రేపు( మంగళవారం) విడుదల కానున్నాయి. మధ్యా హ్నం 12 గంటల ప్రాంతంలో ఫస్ట్ ఇయర్‌తో పాటు సెకండియర్ ఫలితాలు కూడా విడుదల కానున్నాయి. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంటర్మీడియట్ ఫలితాలు విడు దల చేయనున్నారు. ఈ విషయాన్ని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల ్లడించారు. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు.




### 10వ తరగతి విద్యార్థులకు అలెర్ట్..
## రిజల్ట్స్ డేట్ వచ్చేసింది

**అమరావతి:**ఏపీ స్టేట్ ప్రభుత్వ పరీక్షల విభాగం నుంచి ఓ ముఖ్యమైన ప్రకటన వెలువడింది. ఇది విద్యార్థుల జీవితాల్లో మలుపు తిప్పే రోజు అని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. గత నెలలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల ఫలి తాలను ఈ నెల ఇరవై మూడవ తేదీ ఉదయం విడుదల చేయనున్నట్టు విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు తెలిపారు. వాట్సాప్‌లో మన మిత్ర అనే సదుపాయం, అలాగే లీప్ యాప్ ద్వారా కూడా ఫలితాలను తెలుసుకోవచ్చు. ముఖ్యంగా వాట్సాప్‌లో 9552300009 నంబ ర్‌కు "హాయ్" అని మెసేజ్ పంపి, అక్కడి నుండి విద్యా సేవలను ఎంచుకుని, తమ పరీక్షల ఫలితాలను పొందే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో ఎండలు
# మరింత పెరిగే అవకాశం

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొ డుతున్నాయి. పలు చోట్ల 35 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మిట్ట మధ్యాహ్నం బయట తిరగాలంటే ఆలోచించాల్సి పరిస్థితి ఏర్పడింది. రాత్రిళ్లు వర్షం పడే సూచనలు కనిపించినా.. పగలు మాత్రం ఎండలు మండి పోతున్నాయి. వారంలో కనీసం ఒకసారైనా వర్షం పడుతోంది. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. వర్షం పడ్డ మరుసటి రోజు నుంచి వాతావరణం పొడిగా మారుతోంది. ఎండలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నం వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.ఈ మేరకు సోమవారం విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో పోడి వాతవరణం



కోనసాగుతుందన్నారు. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే, రెండు మూడు డిగ్రీలు ఎక్కువుగా నమోదయ్యే ఆవకాశం ఉందని అన్నారు. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో పాటు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే ఆవకాశం ఉందని కూడా అన్నారు. ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 28 డిగ్రీలు, గరిష్టంగా 40 డిగ్రీల మధ్య నమోదయ్యే ఆవకాశం ఉందని వెల్లడించారు. వేడి, ఉక్కపోతల ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.అల్లాడిస్తున్న అకాల వర్షాలుఎండకాలం అన్నమాటే కానీ, మధ్య మధ్యలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు కోతలకు వచ్చిన సమయంలో వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కారణంగా అయ్యవారిపల్లి, వెలుగొమ్మల గ్రామాల్లో 300 ఎకరాల వరి పంటనష్టం సంభవించింది. 412 మంది అన్నదాతలు నష్టాలపాలయ్యారు. ఆ గ్రామాల్లోనే 8 ఎకరాల్లో మొక్కజొన్న, మరో 8 ఎకరాల్లో మామిడి తోట దెబ్బతింది. పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలా జరగటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ మృతి..
# స్పందించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌కు బిగ్ రిలీఫ్..
# ఆ కేసులో కొట్టివేసిన హైకోర్టు



**హైదరాబాద్ :**మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభిం చింది. ఆయనపై ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను తెలం గాణ హైకోర్టు కొట్టి వేసింది. అయితే, రూ. లక్షన్నర కోట్లతో చేపడుతోన్న మూసీ ప్రాజెక్ట్ దేశంలో అతిపెద్ద కుంభకోణం అంటూ ఉట్నూర్‌లో జరిగిన ఓ సభలో కేటీఆర్ ప్రస్తావించారు. దేశంలో రాబోయే ఎన్నికలకు కావలసిన నిధుల కోసం కాంగ్రెస్ మూసీ ప్రాజెక్టును వాడుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు కేటీఆర్ చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. కేటీఆర్ తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేటీఆర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కంప్లైంట్‌లో పేర్కొన్నారు. దీంతో గత ఏడాది సెప్టెంబర్ 30వ తేదీన ఉట్నూరు పోలీసులు కేటీఆర్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి కేటీఆర్ ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. కేసుపై విచారణ జరిపిన హైకోర్టు..

# రేవంత్‌కు రాహుల్ గాంధీ లేఖ..
## అసలు విషయమిదే..

**ఢిల్లీ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇవాళ(సోమవారం) లేఖ రాశారు. తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని రాహుల్ గాంధీ లేఖలో కోరారు. అయితే రోహిత్ చట్టంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారని అన్నారు. రోహిత్ చట్టం తేవాలని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. రోహిత్ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం నాడు ఎంపీ చామల కిరణ్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ చేసిన తప్పులకు రజతోత్సవ సభలో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ పిట్టల దొర, కేటీఆర్ తుపాకీ



రాముడని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి దోచుకున్న డబ్బులతో రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. రజతోత్సవాలు బీఆర్ఎస్ పార్టీకా, టీఆర్ఎస్ పార్టీకా అని ప్రశ్నించారు. రజతోత్సవ బ్యానర్‌లో బీఆర్ఎస్ అని ఉంటుందా.. టీఆర్ఎస్ అని ఉంటుందా అని నిలదీశారు. కేటీఆర్ మళ్లీ చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డిలను స్మరించుకున్నారని అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఏముందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.బీఆర్ఎస్ అధ్యక్ష పదవిపై ఎంపీ చామల కిరణ్ ఏమన్నారంటే...

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి చేసేదేముందని ప్రశ్నల వర్షం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కురిపించారు. తుపాకీ రాముడు కేటీఆర్ బాధ ఏంటో అర్థం కావడం లేదన్నారు. భారీ డైలాగులు కొట్టి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని అన్నారు. కళ్లముందు జరిగిన చరిత్రను కేటీఆర్ వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. గాంధీ, నెల్సన్ మండేలా లాగా కేసీఆర్ ఫీల్ అవుతున్నారని విమర్శించారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:** జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్స్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎవరెవరు ఏం విధులు చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది టైమింగ్స్ పాటిస్తున్నారా.. లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా సరైన టైంకి వస్తున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు ఎప్పుడూ లేట్ గా వస్తారా... లేక ఈ రోజు ఎవరైనా లేట్ గా వచ్చినారా అని ఆ సెక్షన్ కి సంబంధించిన సూపరింటెండెంట్ అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ ఎవరైనా లేటుగా వస్తే సంబంధించిన డిపార్ట్మెంట్ హెడ్ లకు సమాచారం ఇచ్చారా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని సిబ్బందికి సూచించారు. ప్రతి నెల మూడవ



శనివారం పరిసరాల పరిశుభ్రత రోజుగా జరుపుకుంటున్నామని.. ఆ రోజు ఎందుకు మీ పరిసరాలు పరిశుభ్రంగా చేసుకోవడం లేదని ప్రశ్నించారు.పరిసరాలు పరిశుభ్రంగా



ఉంచుకున్న కొన్ని శాఖల సిబ్బంది ని అభినందించారు.విధులు నిర్వహిస్తున్న ఆఫీస్ నందు ఆఫీసు మరియు చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.

# స్వయంకృషితో వేమన శతక అవధానాన్ని నేర్చున్న విద్యార్థులు




**అభినందించిన గార్లపాటి, బొల్లేపల్లి ట్రస్ట్...**

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 21:**వారిరువురూ ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినులు.పేర్లు షేక్ హుజ్రిదా,బిల్లా కృష్ణ సాత్విక. స్థానిక ప్రైవేటు (విశ్వశాంతి) విద్యా సంస్థలో చదువుకుంటూ వేమన శతకం లోని వంద పద్యాలు చూడకుండా చదవడం ,రాయడం నేర్చుకున్నారు.గత కొద్ది కాలంగా సత్తుపల్లి



మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలోని విద్యార్థులు వేమన శతకంపై అష్టావధానాలు చేయడాన్ని వీరు నిశితంగా పరిశీలించి స్ఫూర్తి పొందారు. ఇటీవల వార్షిక పరీక్షల తరువాత వారికి కూడా వేమన శతకంపై అవధానం చేయాలనే సంకల్పం కలిగింది. సంకల్పం కలిగిందే తడవుగా అవధానం లోని ఎనిమిది అంశాలపై స్వయంగా అభ్యాసం చేసి సోమవారం సత్తుపల్లిలో గార్లపాటి ,బొల్లేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు.హుజ్రిదా అమ్మానాన్నలు నాజర్, మైదున్నిషా లు.తండ్రి టివి మెకానిక్ గా,తల్లి వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు.వీరికి ఇద్దరు సంతానం.హుజ్రిదా అక్క ఏడవ తరగతి చదువుకుంటున్నది కృష్ణ సాత్విక తల్లిదండ్రులు నాగకృష్ణ, రాజేశ్వరి.వీరు ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటున్నారు.వీరికి ఇద్దరు సంతానం.కృష్ణ సాత్విక చెల్లెలు రెండవ తరగతి చదువుకుంటున్నది.అనంతరం జరిగిన సమావేశంలో ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు ఇటువంటి ప్రక్రియలు నేర్చుకుంటారని కానీ హుజ్రిద,కృష్ణ సాత్వికలు ఆసక్తితో స్వయంగా అభ్యాసం చేసి ప్రదర్శన ఇవ్వడం అభినందనీయమని అన్నారు.ఇటువంటి విద్యార్థులను తమ సంస్థ ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.కార్యక్రమం అనంతరం బాల అవధానులను శాలువా లతో అభినందించారు. ట్రస్ట్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజులతో పాటు పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ,రమణమూర్తి, కిషోర్ కుమార్ రెడ్డి, శైలజ, దుర్గ,మణి తదితరులు పృచ్ఛకులుగా పాల్గొన్నారు.

# ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండాలి

**-పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ అశ్రిత్ కుమార్**

**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:**ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉంటేనే పట్టణమంతా తా పరిశుభ్రంగా ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిద్ధిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ కోరారు. ఉదయాన్నే పట్టణంలోని పదకొండు వార్డులో పర్యటించడం జరిగింది. మురికి కాలువలలో కవర్లు, సిల్ట్ వలన మీరు నిలిచిపోవడం గమనించి వెంటనే మురికి కాలువలలో సిల్ట్ తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో ఉన్నటువంటి నివాస ప్రాంతాల పరిసరాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు, చెట్లు తొలగించి శుభ్రం చేసుకోవా



లని, లేనిచో విషపూరిత కీటకాలు, పాములకు ఆవాసం అవకుండా అట్టి ఖాళీ స్థలాన్ని శుభ్రం చేసుకునేలా స్థలం యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. తర్వాత పన్నెండవ వార్డులో కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ తో కలసి వార్డులో పర్యటించడం జరిగింది. వార్డులో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జవాన్ ను ఆదేశించారు. షాప్ బయట చెత్తను గమనించి వారిని పిలిపించి చెత్తను అక్కడినుండి తీసి వేయించారు. మళ్ళీ ఇలాంటివి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం 5 వార్డు శ్రీనగర్ కాలనీలో కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తో కలిసి వార్డులో పర్యటించడం జరిగింది. శ్రీనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కంప్లైంట్ ను పరిశీలించారు. చాంబర్ ను ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏఈ శ్రీనాథ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనంద పరవశమైన ఆత్మీయ మిత్ర బృందం....




**ప్రజా ప్రతినిధి శ్రీ కాళహస్తి నియోజకవర్గం:**:తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని స్వామి విద్యాప్రకాశానంద డిగ్రీ కాలేజీలో రాయల్ బి ఏ 2002-2005 మధ్య పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం 20 సంవత్సరాల తర్వాత 21-04-2005 న కలిసి ఆనాటి మధుర జ్ఞాపక స్మృతులను నెమరు వేసుకుని ఆనంద పరవశులై జీవిత విశేషాలను పంచుకున్నారు అప్పటి బ్యాచ్ లో ముగ్గురు మృతికి మౌన సంతాపం తెలియచేసి మృతి చెందిన ముగ్గురిలో ఒకరి ఇంటి పరిస్థితి సరిగ్గా లేదని గుర్తించిన మిత్రులు ప్రతినెలా మిత్రుని అమ్మకు కొడుకు లేడనే బాధను తీర్చుటకు ప్రతినెలా అందరూ తమ వంతుగా కొంత సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నారు .చదువుకున్న కాలేజీకి తమ వంతు సాయం అందించారు. అప్పటి బీకాం విద్యార్థులు కూడా తమతో కొంతమంది కలిశారు. భవిష్యత్తులో తమ రాయల్ బిఏ గ్రూప్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.2030 సంవత్సరానికి సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం జరపాలని అందరూ నిర్ణయం తీసుకున్నారు..

# తిరుపతి ఎస్పీ గోశాలకు కూలర్లను అందజేసిన కిరణ్ రాయల్



**మనప్రజాప్రతినిధి //తిరుపతి జిల్లా:**తిరుపతి ఎస్వీ గోశాలకు సోమవారం జనసేన నేత కిరణ్ రాయల్ కూలర్లను అందించారు. ఈ సందర్భంగా జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గోవులు అంటే ఎంతో ఇష్టమని కిరణ్ రాయల్ చెప్పుకొచ్చారు. కొద్ది రోజులుగా నోరులేని గోవులపై అసత్య ప్రచారాలు చేయటం చాలా బాధాకరమని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ఈరోజు గోశాలకు నాలుగు ఎయిర్ కూలర్లను అందించామని తెలియ జేశారు. గోవుల సంరక్షణ కోసం మంచి మనసుతో దాతలు ముందుకు రావాలని కిరణ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆకేపాటి సుభాషిణి, హేమకుమార్, మనోజ్, వంశీ, లోకేష్, పురుషోత్తం, దేవ, ముని, నవీన్ సాయి, రాహుల్ లు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టుకి ఘన నివాళులు

**-కీ.శే.జర్నలిస్ట్ వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు**




**హుజూర్ నగర్// ప్రజాప్రతినిధి రిపోర్టర్ భార్గవ్ గౌడ్:**2021 ఏప్రిల్ 21న కరోనా మహమ్మారి కాటుకు మరణించిన హుజూ ర్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మిత్రుడు వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో కీ.శే. వెంపటి శ్రీనివాసును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ నవాబ్ జాని,బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూదన్, కొల్లోజు నాగేంద్రా చారి తదితరులు పాల్గొన్నారు

# కళాకారుడు ప్రతిభ

**-ఉమ్మడి నల్గొండ జిల్లా పాటల పోటీల్లో ప్రజానాట్యమండలి కళాకారుడు ప్రతిభ**



**హుజూర్ నగర్//ప్రజా ప్రతినిధి భార్గవ్ గౌడ్ రిపోర్టర్:** హుజూర్నగర్ పట్టణానికి చెందిన ప్రజానాట్య మండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపనబోయిన వెంకటేశ్వర్లు ఈనెల 18న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన పాటల పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి పలువురి మన్ననలు పొందినారు.ఈ పోటీలను తెలంగాణ సాంస్కృతిక కళా సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రరావు, అధ్యక్షులు పరిమి రామానందం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుంచి వందల మంది కళాకారులు పాల్గొనగా పట్టణానికి చెందిన కళాకారుడు గోపనబోయిన వెంకటేశ్వర్లు ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయంని పలువురు అన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన గోపనబోయిన వెంకటేశ్వర్లు ను సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కేవీఎన్ మూర్తి యల్లావుల రాములు హుజూర్నగర్ పట్టణ సమితి సత్కరించారు.

# భారీ వర్షానికి తడిసిన ధాన్యం

**-సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లోని జాలపల్లి గ్రామం లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం..**
**-వర్షానికి తడిసిన ధాన్యం**
**ఈదురుగాలులతో విరిగిన చెట్లు పాక్షికంగా ధ్వంసమైన ఇళ్ళు**



**మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:** సిద్దిపేట జిల్లా దూలిమిట్ట మండలం జాలపల్లి గ్రామంలో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కురిసిన ఈ వర్షానికి గ్రామం లోని పలు ఇల్లు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. రైతుల చేతికి అందిన పంట వర్షార్పణమయింది. ఈదురు గాలులతో వచ్చిన వడగండ్ల వర్షానికి చేతికి అందిన మామిడి పంట నేలపాలయ్యింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. వెంటనే స్పందించిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ ముదిరాజ్ పరిస్థితిని ధూళిమిట్ట తహసీల్దారు కి వివరించారు వెంటనే క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చి.. పరిస్థితిని సమీక్షించారు. రేపు ఉదయం వ్యవసాయ విస్తరణ అధికారితోపాటు మిగతా అధికారులు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని తెలిపారు. అలాగే బాధితులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి..., సాయం చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. సాయం తక్షణమే అందేలా చూడాలని వరలక్ష్మి సాగర్ తహసీల్దార్ ను కోరారు.

# జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించిన జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి: కల్లూరు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మ రెడ్డి**



**కల్లూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 21:**నిరుద్యోగ యువతి యువకులకు సోమవారం రోజు అనగా 21వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి.మధిర రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న మెగా జాబ్ మేళాకు అధిక సంఖ్యలో యువతీ యువకులు వచ్చి సద్వినియోగం చేసుకోగలరని శీలం బ్రహ్మ రెడ్డి కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు. సోమవారం రోజు మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే మెగా జాబ్ మేళాను ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క. 5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా జరగనున్న మెగా జాబ్ మేళాను మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగింది .మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. మధిర నియోజకవర్గంలోని యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం అన్నారు

# జ్ఞాన వెలుగును పంచె దివ్య మన గంగారావు



**మనప్రజాప్రతినిధి//చేగుంట:** కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలలో పీజీ హెచ్ ఎం గంగా రావు పదవి విరమణ సభలో మండల విద్యాధికారిగా నీరజ ముఖ్యఅతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా ఆమె మాట్లాడు పదవి విరమణ అనేది వయస్సు కే కానీ మనస్సు కు కాదని, పాఠశాల లో విద్యార్థులకు జ్ఞాన వెలుగును పంచి దివ్య మనసు గల ప్రధానోపాధ్యాయులు మన గంగారావు అని అన్నారు,ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ హెచ్ఎం అమరశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి నీరజ, మసాయి పేట్ మండల విద్యాధికారి లీలావతి, పీజీ హెచ్ఎం గంగు బాయి, శ్రీ కిషన్, లతంబార్ రావు, శ్రీనివాస్ రావు,వెంకట్ రామ్ రెడ్డి, విట్టల్ రెడ్డి,వారల నర్సింలు, ఎల్ ఫ్ ఎల్ హెచ్ఎం పూర్ణ చందర్,యాదగిరి, సత్యనారాయణ, సిద్ధిరములు, సుధాకర్, ఫరజానా,రాములు సంఘ బాద్యులు మనోహర్ రావు, వెంకటేష్, తిరుపతి రెడ్డి,నర్సింహా రావు, బాల పోచయ్య, రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, పెంట గౌడ్, జగన్ లాల్, విజయందేర్ రెడ్డి, కృష్ణమూర్తి, సంధ్యా రాణి, సునీత, వాణి, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు,

# చదువుల తల్లికి ఘన సన్మానం

**-తలపా దామోదర్ రెడ్డి...**



**ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం:**ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించినటువంటి A.భావన అను విద్యార్థిని ఘనంగా సన్మానించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ అత్యంత పేద కుటుంబంలో పుట్టి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం చాలా గొప్ప విషయమని ప్రతి విద్యార్థి అదేవిధంగా చదివి వారి గురువులకు వారి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని భావి భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ-

**గుంటూరు పట్టణం ఏప్రిల్ 21 (మన ప్రజా ప్రతినిధి):** గుంటూరు, అరండల్ పేట సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆరోగ్య రాజు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యురాలు గళ్ళా మాధవిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అరండల్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆరోగ్య రాజుకు సూచించారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా జరుగాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి

### రైతుల భూ సమస్యలను తక్షణ పరిష్కారమే భూ భారతి చట్టం
### వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్: కలెక్టర్ క్రాంతి వల్లూరి





**రాయికోడ్ ఏప్రిల్: 4 నగరనిజం ప్రతినిధి శ్రీను మనప్రజాప్రతినిది .//సంగారెడ్డి జిల్లా:** ఇందిరమ్మ ఇండ్ల ఎన్నిక పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా రాయకోడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా కేటాయించాలని నిజమైన లబ్ధిదారుల ఎన్నిక జరగాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉండి,వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు, వితంతువులకు, పేదవారికి నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులకు సూచించారు..అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి– 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం రాయికోడ్ మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షనల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు, వేర్వేరుగా ఆర్డిఓ రామ్ రెడ్డి తాహసిల్దార్ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందనితెలిపారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు.సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.వ్యక్తికి ఆధార్ లాగా భూమికి భూదార్ ను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, భాస్వరాజ్ పాటిల్, కేదారినాథ్ పాటిల్, బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , తహసీల్దార్ విజయ్ కుమార్, గిర్దవరి శ్రీకాంత్, ఎంపీడీఓ షరీఫ్, గృహ నిర్మాణ శాఖ అధికారి, మండల వ్యవసాయ అధికారి సారిక, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.


# మూడో ఆడపిల్ల పుడితే రూ.50 వేలు..

### చంద్రబాబు పుట్టిన రోజు నుంచి ప్రారంభం



**విజయనగరం:**విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో జనాభా సమస్య తలెత్తకుండా ప్రజలు ఇప్పటి నుంచి అప్రమత్తంగా ఉండాలని, మూడో బిడ్డను కనేందుకు యువ జంటలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపినిస్తున్న విషయం తెలిసిందే. తమ అధినేత పిలుపుతో స్పందించి మూడో బిడ్డకు జన్మనిచ్చే జంటలకు రూ.50 వేల ప్రోత్సాహం అందిస్తానని, ఇందు కోసం తన ఎంపీ వేతనం నుంచి డబ్బు వెచ్చిస్తానని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రకటించారు. ఇప్పుడు అన్నమాట నిలబెట్టుకుంటూ నాలుగు జంటలకు ఆర్థిక సాయం చేశారు.అధినేత మెప్పు కోసం నేతలు ఎవేవో చెబుతుంటారు. కానీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు మాత్రం అన్న మాట ప్రకారం మూడో బిడ్డగా ఆడపిల్లకు జన్మనిచ్చిన జంటలకు రూ.50 వేల చొప్పున పంపిణీ చేశారు. తమ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం దేశంలో జనాభా తగ్గిపోతోంది. జనాభా పరంగా ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉన్నా, వచ్చే రెండు మూడు దశాబ్దాల్లో దేశ జనాభాలో యువత, వృద్ధుల జనాభా నిష్పత్తిలో భారీ వ్యత్యాసం ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారు. ప్రస్తుతం జననాలు తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో వృద్ధుల జనాభా పెరిగిపోయే అవకాశం ఉందని, ఇది ఆర్థికాభివృద్ధికి పెను ముప్పుగా చంద్రబాబు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతం జపాన్, జర్మనీ, చైనా వంటి దేశాల వృద్ధుల జనాభా పెరిగిపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటి నుంచే మేల్కొవాలని పిలుపునిస్తున్నారు. ఇందుకోసం స్థానిక సంస్థల్లో పోటీకి అడ్డుగా ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేశారు. అంతేకాకుండా మూడో బిడ్డ ప్రసవానికి అనువుగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేశారు. ఒక్కరు చాలు ఇద్దరు వద్దు అనుకుంటున్న యువ జంటలు మూడో బిడ్డకు జన్మనిచ్చేలా ప్రోత్సహించాలని, ఈ విషయంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు.సీఎం చంద్రబాబు పిలుపుతో స్ఫూర్తి పొందిన ఎంపీ అప్పలనాయుడు తన నియోజకవర్గంలో మూడో బిడ్డ కన్నవారికి ప్రోత్సాహకాలు అందిస్తానని గతంలో ప్రకటించారు. ఆడపిల్లను కన్నవారికి రూ.50 వేల నగదు, మగ పిల్లాడు జన్మనిస్తే ఆవు దూడ అందిస్తానని చెప్పారు. ఇప్పుడు చెప్పినట్లే చంద్రబాబు పుట్టిన రోజు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

# మిథున్ రెడ్డి సాయిరెడ్డి లిక్కర్ కేసులో ఇద్దరికీ లింకు ఉందా



**అమరావతి:**ఏపీ మద్యం స్కాంలో దర్యాప్తు వేగం పుంజుకుంది. ఇప్పటికే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిని ఓ సారి విచారించిన విషయం తెలిసిందే. విచారణలో వారు చెప్పిన విషయాలను క్రోడీకరిస్తున్న సిట్ అధికారులు వారిని మరోసారి విచారణకు పిలవొచ్చని అంటున్నారు. అయితే ఈ కేసులో ఎవరు సాక్షి, ఎవరు నిందితులు అన్నదానిపై పోలీసులు పెదవి విప్పడం లేదు. విచారణకు హాజరైన వారితోపాటు విచారణకు రాకుండా తప్పించుకుంటున్న వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖరరెడ్డిని ప్రస్తుతానికి సాక్షిగానే పరిగణిస్తున్నారు. అయితే తనను సాక్షిగా పిలిచి అరెస్టు చేస్తారని రాజ్ కసిరెడ్డి భయపడుతుండటంతో సిట్ వ్యూహం ఆసక్తి రేపుతోంది.

లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గతంలో ప్రకటించారు. తనకే పాపం తెలియదని, విజయసాయిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాజ్ కసిరెడ్డి చెబుతున్నారు. అయితే ఈ స్కాంకు సంబంధించి ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించడమే చర్చనీయాంశమవుతోంది. ఈ ఇద్దరికీ స్కాంతో సంబంధం ఉందని సిట్ ఆరోపిస్తోంది. అయితే ఎంపీలుగా ఉన్న తమకు రాష్ట్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన బాధ్యత లేదని ఆ ఇద్దరూ వాదిస్తున్నారు. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొంతవరకు సిట్ కు సహకరిస్తున్నా కీలక విషయాలపై ఆయన గోప్యత పాటిస్తున్నారని, ఎవరినో రక్షించాలని చూస్తున్నారని సిట్ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాజకీయ కక్షతోనే తనను వేధిస్తున్నారని ఎంపీ మిథున్ రెడ్డి చెబుతున్నారు.అయితే మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ఇద్దరికీ స్కాంతో సంబంధం ఉందని టీడీపీ ఆరోపిస్తోంది. మద్యం సరఫరా కంపెనీలతో సంప్రదింపులు, కమీషన్ చెల్లించిన వారికే ఆర్డర్లు ఇచ్చే విషయాన్ని సాయిరెడ్డి, మిథున్ రెడ్డి కలిసి పర్యవేక్షించేవారని టీడీపీ చెబుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అతిపెద్ద డిస్టలరీగా చెప్పే నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీసును మిథున్ రెడ్డి తన గుప్పెట్లో తెచ్చుకున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. 2019 అక్టోబరు నుంచి 2021 నవంబరు మధ్య 25 నెలల్లో ఏకంగా రూ.1800 కోట్ల విలువైన కోటి 16 లక్షల మద్యం కేసులను ఎస్పీవై ఆగ్రోలో తయారు చేసి సరఫరా చేశారని సిట్ ఆధారాలు సేకరించింది. గత ప్రభుత్వంలో ఈ ఒక్క కంపెనీకే రూ.6 వేల కోట్ల మేర లబ్ధి జరిగిందనేది సిట్ ఆరోపణ. ఈ కంపెనీకి మిథున్ రెడ్డికి నేరుగా సంబంధాలు ఉన్నాయని సిట్ వర్గాలు చెబుతుండటమే రాజకీయంగా చర్చనీయాం శమవు తోంది.మద్యం తయారు చేసేది.. ఏపీఎస్బీసీఎల్ తో కొనుగోలు చేయించేంది రెండు మిథున్ రెడ్డి ఆరోపణలు ఉన్నా యంటున్నారు. అదేవిధంగా విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి సన్నిహితులతో ఓ బినామీ మద్యం సరఫరా కంపెనీ పెట్టించి భారీగా లబ్ధిపొందారని విజయసాయిరెడ్డిపై ఆరో పణలు చేస్తున్నారు. అదేవిధంగా రూ.100 కోట్లు అప్పు ఇప్పిం చానని విజయసాయిరెడ్డి చెప్పిన ఆదాన్ డిస్టలరీస్ 2019 డిసెంబరు 2న ఏర్పాటైంది. ఈ సంస్థకు సొంతంగా ఒక్క తయారీ యూనిట్ లేకపోయినా, రేకెత్తిస్తోంది.

# ఏఐ దెబ్బకు ఉద్యోగాలు ఖతం శాలరీ వ్యవస్థ ఇక కనుమరుగేనా



**హైదరాబాద్ :**భారతదేశంలో కొన్నేళ్లుగా మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక వెన్నుదన్నుగా ఉన్న శాలరీ వ్యవస్థ క్రమంగా కనుమ రుగవుతోందనే భయంకరమైన వాస్తవాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త సౌరభ్ ముఖర్జియా ఇటీవల వెల్లడించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ.. "భారత్ ఇప్పుడు ఒక నూతన ఆర్థిక శకంలోకి అడుగుపెట్టబోతుంది. రాబోయే రోజుల్లో ఉద్యోగులు కేవలం జీతం కోసం కాకుండా వారికి లభించే ఇతర ప్రయోజనాల మేరకు మాత్రమే పని చేసే పరిస్థితి రావొచ్చు. కేవలం డిగ్రీలు, చదువు ఒక్కటే భవిష్యత్ కు భరోసా ఇవ్వలేవు. వందల మంది కలిసి చేసే పని ఇప్పుడు ఏఐ క్షణాల్లో పూర్తి చేస్తుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగ భద్రత అనేది ప్రశ్నార్థకంగా మారిపోతుంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సౌరభ్ ముఖర్జియా అభిప్రాయం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అసలు శాలరీ వ్యవస్థ అంతరించిపోవడానికి గల కారణాలేంటి.. నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం.టెక్నాలజీ రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది.ఇది మానవుల కంటే వేగంగా, అన్ని పనులను కచ్చితత్వంతో చేయగలదు. దీని వల్ల డేటా ఎంట్రీ, కస్టమర్ సపోర్ట్, అకౌంటింగ్ వంటి అనేక రంగాల్లో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. కంపెనీలు కూడా ఖర్చులను తగ్గించుకునేందుకు మీద ఎక్కువగా ఆధారపడుతున్నాయి.గిగ్ ఎకానమీ పెరుగుదల: గిగ్ ఎకానమీలో ఉద్యోగులు ఓ నిర్దిష్ట ప్రాజెక్ట్ కోసం స్వతంత్ర్యంగా పని చేస్తారు. వారికి నెలవారీ జీతం ఉండదు. ఫ్రీలాన్సింగ్, కాంట్రాక్ట్ బేస్డ్ ఉద్యోగాలు పెరుగుతుండడంతో నెలవారీ జీతం తీసుకునే వారి సంఖ్య తగ్గుతోంది.ఉద్యోగాల స్వభావంలో మార్పులు : ఇప్పుడు చాలా కంపెనీలు మల్టి టాలెంటెడ్ ఉద్యోగులను మాత్రమే కోరుకుంటున్నాయి. ఒకే రకమైన పని చేసే వందలాది మంది ఉద్యోగులకు బదులుగా.. తక్కువ సంఖ్యలో మల్టీ–టాస్కింగ్ చేయగల నిపుణులను నియమించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి.ప్రయోజనాల మీద దృష్టి : కొన్ని కంపెనీలు ఉద్యోగులను ఆకర్షించేందుకు జీతంతో పాటు ఇతర బెనిఫిట్స్(స్టాక్ ఆప్షన్స్, బోనస్‌లు, పనిలో సౌలభ్యం, ట్రైనింగ్ అవకాశాలు) అందించడానికి సిద్ధంగా ఉంటున్నాయి. ఉద్యోగులు కూడా కేవలం జీతం కాకుండా తమ కెరీర్ కోరుకుంటున్నారు.

# మైనర్ బాలిక పై లైంగిక దాడి

### కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**7వ తరగతి చదువుతున్న బాలికకు మాయ మాటలు చెప్పి శారీరకంగా లోబర్చు కున్న హాస్టల్ వాచ్ మెన్ కు 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ హనుమకొండ అదనపు జిల్లా జడ్జి అపర్ణ దేవి సోమవారం తీర్పు ఇచ్చారు.వివరాల్లోకి వెళితే హన్మకొండలోని వడ్డేపల్లి చర్చి సమీపంలోని ఎస్ డి ఆశ్రమ పాఠశాలలో తల్లిని కోల్పోయివున్న బాధిత బాలిక చదువుకుంటుంది.అదే పాఠశాలలో వాచ్ మెన్ గా పని చేస్తున్న ఘనపురం మండలం రవి నగర్ కు చెందిన నిందితుడు ఆకుల సాంబ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ప్రేమిస్తున్నానని నమ్మించాడు అభం శుభం తెలియని బాలికను వేములవాడ తీసుకు వెళ్లి అక్కడి సత్రం లో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. చివరికి జరిగిన మోసం గ్రహించి సదరు బాలిక సీతంపేటలోని తన మామకు విషయం తెలుపగా హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో నింధితుని పై పిర్యాదు చేశారు. అప్పటి కాజిపేట ఏ సి పి రవీంద్ర కుమార్ పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి సాక్షాదారాలతో ఛార్జి షీట్ దాఖలు చేశారు. సాక్షుల్ని విచారించిన న్యాయమూర్తి అపర్ణ దేవి నేరం రుజువయ్యింది అని భావించి నిందితుడు ఆకుల సాంబకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 20 వేల జరిమానా విధించారు.తల్లిని కోల్పోయి నిందితుని చేతిలో అఘాయిత్యనికి గురైన బాలిక భవిష్యత్తు కోసం నాలుగు లక్షల ఆర్థిక సహాయాన్ని బాలిక కు ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ మల్లారెడ్డి వాదించగా కోర్ట్ డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ వలబోజు రవీందర్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు.

# యూసుఫ్ పూర్ లో నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



**మనప్రజాప్రతినిధి//రాయికోడ్:**రాయికోడ్ మండలంలోని యూసుఫ్ పూర్ గ్రామంలో నేటి నుండి రెండు రోజుల పాటు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, నంది, గణపతి, సుబ్రమణ్య స్వామి, శిఖర ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించనున్నట్లు మాలి పట్లోళ్ల భాస్కర్ రెడ్డి, మాలి పట్లోళ్ల నర్సింహారెడ్డి, మాలి పట్లోళ్ల సంగారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు అఖండ దీపారాధన, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యహవాచనం, అంకురార్పణం, రుత్వికరణం,నాంది సమారాధన, పంచగవ్య ప్రాసన ప్రధాన కలశ స్థాపన, మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠ, మహా మంగళ హారతి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీచ్ కుందకు ఆశ్రమానికి చెందిన సోమలింగ శివాచార్యస్వామి, ధనసిరి ఆశ్రమ వీరేశ్వర శివచార్య స్వామిజీ, సద్గురు బండయప్ప స్వామిలు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని, భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరారు.

# బీ అలర్ట్.. తెలంగాణలో కాసేపట్లో పిడుగుల వర్షం

**హైదరాబాద్ :**తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ఆవర్తనం సందర్భంగా ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో పిడుగుల వర్షం పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా హైదరాబాద్, మెదక్, ఆసిఫాబాద్, రంగారెడ్డి, మల్కాజ్ గిరి, సంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్, మహబూబ్ నగర్, యాదాద్రి భువనగిరిలో ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది.ఉపరితల ద్రోణి ఈశాన్య మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు మీదుగా సముద్రమట్టం నుంచి సగటున 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుంది. ఈ ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణలోని 24 జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొలాల్లో పనిచేసేవాళ్లు వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండొద్దని పేర్కొంది.అయితే మరోవైపు తెలంగాణలో ఆదివారం భానుడు ప్రతాపం చూపించాడు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆదిలాబాద్ లో ఏప్రిల్ 20న అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 43.5 డిగ్రీ సెల్సియస్ నమోదైంది. ఇక మెదక్‌లో 23.8 డిగ్రీల సెల్సియస్ డిగ్రీలు నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్ లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 2– 3 డిగ్రీ సెల్సియస్ అధికంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఏప్రిల్ 20న ఆదిలాబాద్‌లో 43.5 డిగ్రీలు, నిజామాబాద్ 43.1డిగ్రీలు, భద్రాచలం 39.4 డిగ్రీలు, దుండిగల్ 38.7 డిగ్రీలు, హన్మకొండ 40డిగ్రీలు, ఖమ్మం 40.4డిగ్రీలు, మహబూబ్‌నగర్ 40డిగ్రీలు, రామగుండం 41.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వివరించారు. రానున్న 2 రోజులు పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# వాహనదారులకు బంపర్ న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్ :**చాలామంది డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాత మళ్లీ డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడానికి ఇబ్బంది పడుతూ ఉంటారు. ఆర్టిఏ కార్యాలయం చుట్టూ తిరగడం, దళారుల చుట్టూ తిరగడం చేస్తూ ఉంటారు .అయితే ఇప్పుడు ఆ బాధ లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ ను రెన్యువల్ చేసుకోవడానికి ఒక మంచి వెసులుబాటు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం.మొబైల్ నుండే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ దరఖాస్తుఇకపై ఎవరైనా డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి అనుకుంటే ఆర్టిఏ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. మీ మొబైల్ ఫోన్ లోని రవాణా శాఖ వెబ్సైట్లోకి వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఈ సౌకర్యంతో వాహనదారులకు కాస్త రిలీఫ్ దొరుకుతుంది. ఇక వెబ్ సైట్ లో ఆన్లైన్లో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి అంటే..రవాణా శాఖ వెబ్సైట్లోకి వెళ్లి అందులోని లైసెన్స్ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ ను ఎంచుకుంటే ఇంకొక పేజ్ ఓపెన్ అవుతుంది. ఆ పేజీలో కింద ఉన్న రెన్యువల్ ఆఫ్ డ్రైవింగ్ లైసెన్స్ పై క్లిక్ చేస్తే ఆ తర్వాత క్లిక్ హియర్ టు బుక్ థిస్ స్లాట్ అన్న ఆప్షన్ కనిపిస్తుంది.స్లాట్ బుక్ చేసుకోవటానికి ప్రాసెస్ ఇలాఆప్షన్ ను ఎంచుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం మనం స్లాట్ బుక్ చేసుకోవటానికి ప్రాసెస్ స్టార్ట్ అవుతుంది. ఇక అదే పేజీలో కింద వచ్చిన బాక్స్ లో మనం డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ ను, ఆ లైసెన్స్ ను ఎక్కడ తీసుకున్నాం, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ వంటి వివరాలను నింపి తరువాత రిక్వెస్ట్ ఓటిపి పైన క్లిక్ చేస్తే, మీ మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది.

# ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్ పూర్తి లభించని ఆరుగురు కార్మికుల ఆచూకీ

**శ్రీశైలం:**శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటన జరిగి 58 రోజులైంది. గత 58 రోజులుగా సొరంగంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ప్రమాదం జరిగిన రోజు టన్నెల్ లోపల ఎనిమిది మంది చిక్కుకోగా, రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన బృం దాలు రెండు మృతదేహాలను వెలికి తీయగ˘లిగాయి. మిగతా ఆరుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ నిరంతరంగా కొనసాగింది.షిర్ జోన్లో తవ్వకాలు అసాధ్యం58 రోజులపాటు తవ్వకాలు జరిపినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మారింది. 58 రోజుల పాటు సాగిన రెస్క్యూ ఆపరేషన్ లో ఆరుగురు కార్మికుల ఆచూకీ లభించలేదు. దీంతో రెస్క్యూ బృందాలు షిర్ జోన్లో తవ్వకాలు అసాధ్యమని చెబుతున్నాయి. దీనిపై టెక్నికల్ కమిటీ తర్వాత తుది నిర్ణయం తీసుకోనుంది. నోగో జోన్లో తవ్వకాలు తెలిపితే మృతదేహాలు దొరికే అవకాశం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.